క్లుప్తంగా

నేడు న్యూ రామాలయంలో చండీహోమం

నల్లకుంట: పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం న్యూ నల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ దర్మాధికారి జయంతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం జ్ఞాన సరస్వతి మాతకు అభిషేకం, అలంకరణ, విశేష పూజలు ఉంటాయన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో చండీహోమం, పూర్ణాహుతి ఉంటుందన్నారు.

'తానా' సభలకు ఆహ్వానం

కాచిగూడ: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి 9 వరకు అమెరికాలోని పెన్సిల్వేనియాలో నిర్వహించే 23వ మహాసభలకు తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఉమెన్ వింగ్ చైర్మన్ బెల్లం మాధవి ఆహ్వానం అందుకున్నారు. ఈ సందర్భంగా తానా సభల నుంచి ఆహ్వానం అందుకున్న నేపథ్యంలో బెల్లం మాధవిని ఆదివారం తన ఛాంబర్‌లో తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. దళితుల అభివృద్ధికి కృషి చేస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అభినందించారు.

అభినందన

కాచిగూడ: క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఇటీవల ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీలలో బర్కత్‌పురకు చెందిన గంధం క్వీని విక్టోరియా పాల్గొని రెండు రజత పతకాలను సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆమెను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. వచ్చే అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో దేశానికి బంగారు పతకాన్ని సాధించి తెలుగు ప్రజల కీర్తి పతాకాన్ని నలుదిశలా చాటాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని ఇది దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు.

ఘనంగా హరనాథ జయంతి వేడుకలు



కుసుమ హరనాథులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నల్లకుంట: నల్లకుంటలోని టీఆర్టీకాలనీలోని కుసుమ హరనాథ ఆశ్రమంలో హరనాథ 158వ ఆవిర్భావోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభం కాగా.. అనంతరం హరనాథ భక్తులచే 'జయహరనాథ జయకుసుమ కుమారి జయ' భజన ఆకట్టుకుంది. మధ్యాహ్నం అర్ధ ఏకాహము అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం మంగళహారతితో జయంతి వేడుకలు ముగిసాయి.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కవాడిగూడ : ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని రాజపేట చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ బీహెచ్ఈఎల్ సీనియర్ మేనేజర్ ఆర్.ఆంజనేయులు అన్నారు. శనివారం దేవునితోటలోని ప్రసిద్ధి గాంచిన భవానీశంకర్ దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం కుర్చీలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములై ప్రజా అవసరాలను తీర్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ట్రస్ట్ ప్రతినిధులు సుందర్‌పటాలే, కమల్‌కుమార్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.శ్రీనివాస్, సభ్యులు గోవింద్‌రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా ఆమ్‌ఆద్మీ నిరసన

కవాడిగూడ: ప్రజలచే ఎన్నికైన సీఎం అధికారాలను దొడ్డి దారిన హరించే ఢిల్లీ ఆర్డినెన్స్ కాపీలను జూలై 3న దేశవ్యాప్తంగా ఆమ్‌ఆద్మీ పార్టీ పిలుపులో భాగంగా నిరసన తెలియజేసి ఆర్డినెన్స్ కాపీలను దహనం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం దోమలగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర కార్యాలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి లోయర్ ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలని వినతి

అంబర్‌పేట: డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ గుర్తించిన మురికివాడ దుర్గానగర్ బస్తీలో మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం దుర్గానగర్ పర్యటించిన ఆయనకు స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. బస్తీలో ట్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చిన్నారులు కోరగా.. ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

తిరుగులేని శక్తిగా బీఆర్‌ఎస్



ఓటరు నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్



బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ముషీరాబాద్: అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి అనేక మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం అడిక్‌మెట్ డివిజన్‌లోని మీసేవా కేంద్రం వద్ద మేడి సత్యనారాయణ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యానగర్ మసీద్ వద్ద బీఆర్‌ఎస్‌వీ నాయకుడు అస్లాం ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ముఠా జైసింహ, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్, నేత శ్రీనివాస్, మహ్మద్ ఖదీర్, రవి యాదవ్, సాయి, నాగులు, ధర్మ, రాజు, వై.శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేసే వారికి సముచిత స్థానం

అంబర్‌పేట: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరడం హర్షణీయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రావుతో పాటు పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై బీఆర్‌ఎస్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని దానిని గమనించి బీజేపీ నాయకులు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. శశికాంత్, విజయ్‌కుమార్, కృష్ణ, రాజేష్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చంద్రమోహన్, గెల్వయ్య, శ్రీరాములు, నర్సింహ్మారెడ్డి, శ్రీహరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి నాయకులు

అంబర్‌పేట: తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అండగా ఉంటుందని సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు రూబి స్టివెన్‌సన్ తెలిపారు. ఆదివారం అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో ఉద్యమ గాయకుడు సాయిచంద్, ప్రవీణ్‌కుమార్‌ల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా రూబి స్టివెన్‌సన్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాయిచంద్ తన ఉద్యమ పాటలతో తెలంగాణ సమాజాన్ని ఎంతో చైతన్యం చేశారన్నారు. ప్రభుత్వం ప్రత్యేక పథకంతో ఉద్యమకారులకు చేయూతనివ్వాలన్నారు. హైదరాబాద్ జిల్లా టీజేఏసీ మాజీ సమన్వయకర్త రామగిరి ప్రకాష్, సంజీవచారి, సుధాకర్, తిరుమలరావు, సత్యనారాయణ, శశిధర్, రాజమహేందర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్‌ప్రసాద్ గౌడ్, రాంచందర్ , బంగారు శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రారంభమైన అమ్మవారి ఘట ఊరేగింపు



ఆలయ కమిటీ ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి తదితరులు

అంబర్‌పేట: అంబర్‌పేట మహంకాళి ఆలయ అమ్మవారి ఘటం ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. బోనాల ఉత్సవాలు జరిగే రోజు వరకు ఘట ఊరేగింపు అంబర్‌పేటలోని పలు ప్రాంతాల్లో ఊరేగింపు నిత్యం నిర్వహిస్తామన్నారు. ఈ ఊరేగింపును ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు శంకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సలహాదారులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్, శ్రీధర్‌గౌడ్, సుధాకర్, కిశోర్ తదితరులున్నారు.

రెండో విడత దళితబంధులో మాలలకు ప్రాధాన్యమివ్వాలి

కాచిగూడ: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత అందించే దళిత బంధులో మాలలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో మాలల సత్తా ఎంటో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చూపిస్తామని ఆయన హెచ్చరించారు. మాల సంఘాల జేఏసీ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న చలో నల్గొండ పేరులో దేవరకొండలో మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. మాలల సమస్యలు పరిష్కరించకపోతే 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జేఏసీ తరపున 119 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దించుతామని హెచ్చరించారు.

కమాన్ నిర్మాణ పనులు ప్రారంభం



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ బాగ్ లింగంపల్లిలోని 'లంబాడితండా'లో కమాన్ నిర్మాణ పనులను బీఆర్‌ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని దీనిలో భాగంగానే కమాన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులపాటి మోజెస్, మన్నె దామోదర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బల్లూ, సుందరయ్య పార్కు అధ్యక్షుడు ఎస్.రమేష్‌రెడ్డి, లంబాడి బస్తీ అధ్యక్షులు కల్యాణ్‌నాయక్ తదితరులున్నారు.

డాక్టర్ శ్రావణ్‌కుమార్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

కవాడిగూడ: పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సేవలందిస్తున్న డాక్టర్ గండి శ్రావణ్‌కుమార్ 'గుడ్ సమారిటన్, ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నారు. అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సదర్‌గుల్‌లో జరిగిన కార్యక్రమంలో శుభవార్త ఇంటర్నేషనల్ బైబిల్ కాలేజీ చీఫ్ అడ్వైజర్ రెవరెండ్ డాక్టర్ హైజాక్ చేతుల మీదుగా ఆయన ఈ వార్డు అందుకున్నారు. ప్రశంసాపత్రం, మెమోంటో అందించి ఘనంగా సత్కరించారు. శ్రావణ్‌కుమార్ ప్రజలకు సేవ చేయడం వల్లే ఈ అవార్డు లభించిందన్నారు. డాక్టర్ అద్దంకి రాజాయోనా, చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడతాం

ముషీరాబాద్: కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులందరూ.. ఐక్య పోరాటాలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్.పద్మ, ప్రవీణ్‌లు పిలుపునిచ్చారు. విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గాన్ని నిలువు దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, హాస్టల్స్ సిబ్బందికి బేసిక్ వేతనాన్ని నిర్ణయించి, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎం.హన్మేష్, కిరణ్, సల్లన్న, రవీందర్, లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం



కాచిగూడ: ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న కావ్య ముదిరాజ్ అందిస్తున్న సేవలను గుర్తించి ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వర్ ముదిరాజ్, బాబన్న, రమేష్ ఉన్నారు.

నూతన కార్యవర్గం



సన్మానిస్తున్న బస్తీపెద్దలు ఎం.శివరాజ్, ఎస్.వేణుగోపాల్

కాచిగూడ: విక్రంనగర్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని నల్లపోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కమిటీ సలహాదారులు ఎం.శివరాజ్, ఎస్.వేణుగోపాల్, ఎ.ఎం.సిద్ధరాజ్ ప్రకటించారు. యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, కోశాధికారిగా కిషోర్, ఉపాధ్యక్షులుగా జగదీష్, ఓంప్రకాష్, మంజుల, శాలిని, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జీవన్, రాకేష్, భరత్, రాము, వంశీకృష్ణ, కార్తీక్, డిప్యూటీ సెక్రటరీలుగా ఎం.భరత్, మణిరత్నం, కె.మనోజ్‌లను ఎన్నుకున్నారు. బీఆర్.కిరణ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, సిద్దిరాజు, యాదమ్మ, కిషోర్ తదితరులున్నారు.

ఉచిత వైద్యం అందించే డాక్టర్ల సేవలు స్ఫూర్తిదాయకం



డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సామాన్య ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సేవలు స్ఫూర్తిదాయకమని హైదరాబాద్ జిందాబాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అన్నారు. ఆదివారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ వై.మురళీమనోహర్‌రాజు, నాగు, ఆర్.రవిశంకర్‌లను ఘనంగా సన్మానించారు. వీరయ్య మాట్లాడుతూ.. గత 8 ఏళ్లుగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం బీపీ, షుగర్ పేషంట్లకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. సామాజికవేత్త రాజీవ్, మిమిక్రీ కళాకారుడు రమేష్, ఎం.శ్రీనివాస్‌రావు, నాగేష్, రాజమౌళి, అస్మిత, సంగీత, సైదులు, లలిత తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలు



గురుపౌర్ణిమ వేడుకల్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

కవాడిగూడ: ఎన్టీఆర్ స్టేడియంలో గురు పౌర్ణమి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం మహోత్సవంలో తిరుపతికి చెందిన సిద్ధగురు సిద్ధేశ్వర బ్రహ్మర్షి గురుదేవ్ తమ శిష్యులకు గురు ఉపదేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, వివిధ వర్గాలకు చెందిన వ్యాపారవేత్తలు హాజరయ్యారు. గవర్నర్ బండారు దత్తాత్రేయను వారు సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురువులను ప్రతి ఒక్కరు పూజించాలని గురువులను గౌరవించినప్పుడే శిష్యులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, రీతూ గుండెపల్లి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నిర్మలప్రభాకర్‌ను సత్కరిస్తున్న అతిథులు

గురుపరంపర కొనసాగాలి..

చిక్కడపల్లి: గురుపరంపర సంప్రదాయం కొనసాగాలని జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.వేణుగోపాలచారి అన్నారు. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. కనకదుర్గ నృత్యవిభావరి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ నిర్వాహకులు నిర్మల ప్రభాకర్, కథక్ అంజిబాబు, వనజ ఉదయ్, పద్మాకల్యాణ్, శ్రీవల్లిశర్మలను సత్కరించారు. వంశీ రామరాజు, కుసుమ భోగరాజు, నాగేశ్వర్‌రావు స్మారక పురస్కారాన్ని సత్యవోలు రాంబాబుకు బహూకరించారు.

కేంద్రమంత్రి అభినందన



కాచిగూడ: టాప్ మోడల్ ఆఫ్ వరల్డ్ ఇండియా– 2023 మిస్ ఇండియాకు నగరానికి చెందిన డాక్టర్ పాతపాటి ఐశ్వర్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆదివారం రాత్రి బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. కొరియా దేశం బూసాన్‌సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా డాక్టర్ ఐశ్వర్య ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆమె ఎంఎన్‌ఆర్ కాలేజీలో పీజీ జనరల్ సర్జరీ చేస్తున్నారు. ఐశ్వర్య తల్లిదండ్రులు అప్పలరాజు, అపర్ణ. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు పాల్గొన్నారు.

రైల్లో కత్తితో బెదిరించి దోపిడీ

కాచిగూడ: రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడిని గుర్తుతెలియని వ్యక్తి కత్తితో బెదిరించి రూ.4వేలు, సెల్ ఫోన్‌ను దొంగిలించిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం .. వరంగల్‌కు చెందిన అభిజిత్‌నాని (19) రాంకోఠిలో బీబీఏ చదువుతున్నాడు. లింగంపల్లి నుంచి కాచిగూడకు ఎంఎంటీఎస్ రైలులో నిద్రపోవడంతో రైలు కాచిగూడ దాటి మలక్‌పేటస్టేషన్ కు వెళ్లగా అక్కడ దిగాడు. ముగ్గురు ఆగ ంతకులు కత్తితో అతన్ని బెదిరించి జేబు లో ఉన్న రూ.4వేలు, సెల్‌ఫోన్‌ను లాక్కున్నారు. ఫోన్ ద్వారా గూగుల్ పే నుంచి రూ.20 వేలు వారి సెల్‌ఫోన్‌కు నగదు బదిలీ చేయించారు. బ్యాగులోని ల్యాప్‌టాప్‌ను కిందపడేసి పగులగొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రజా కళాకారులతో సహా 152 మందిపై తెలంగాణ ప్రభుత్వం మోపిన తాడ్వాయి కుట్ర కేసును ఎత్తివేయాలని, 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్య ంలో ఈనెల 15న నగరంలోని సుందర య్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభ పోస్టర్‌ను ఆదివారం సుందరయ్య విజ్ఞా న కేంద్రంలో ఆవిష్కరించారు. సమాఖ్య అధ్యక్షురాలు విమ లక్క మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

బోనాల ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు వినతిపత్రం అందజేత

కాచిగూడ: నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. గోల్నాక డివిజన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌నగర్ బస్తీ నూతన కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి బస్తీసమస్యలు, బోనాల జాతర ఏర్పాట్లపై వినతిపత్రం అందజేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బస్తీ అధ్యక్షుడు బడుగుల బాలకృష్ణ మాదిగ, వైస్ ప్రెసిడెంట్ ఆకునూరి శేఖర్, జనరల్ సెక్రెటరీ నర్సింగ్‌ను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. మాచర్ల కుమార్, శేషశివ, రవి, శేషన్ బాలకృష్ణ, యాదగిరి, మల్లేష్, రాజు, మహేందర్, మురళి, అనిల్, భరత్, సందీప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా స్వర్ణవేదిక, తోరణాల ఆవిష్కరణ



స్వర్ణ తోరణకాంతులతో దత్తాత్రేయస్వామి



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి తదితరులు

నల్లకుంట: బాగ్ అంబర్‌పేటలోని షిరిడీ సాయి బాబా మందిరం సాయి నామస్మరణలతో మా ర్మోగింది. ఆదివారం బాబా స్వర్ణవేదిక, సింహాసనం, దత్తాత్రేయ స్వామి, అభయాంజనేయ స్వా మి స్వర్ణ మకర తోరణాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సాయిబాబా సంస్థాన్ పాలక మండలి సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

- నేడు గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని సంస్థాన్ ప్రతినిధులు ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఉ.5 గంటలకు నగర సంకీర్తన అనంతరం బాబాకు కాకడ హారతి, మంగళ స్నానం, అర్చన ఉంటుందన్నారు. పల్లకీ సేవ, ఊయల సేవ, శేజ్ హారతితో గురుపౌర్ణమి వేడుకలు ముగుస్తాయన్నారు.

విస్తృతంగా బీజేపీ మహా సంపర్క్ అభియాన్



బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఆ పార్టీ నేతలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం గోల్నాకలో చేపట్టిన కార్యక్రమానికి ఆ పార్టీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి హాజరై ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు రవీందర్‌గౌడ్, నర్సింగ్ రావుయాదవ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట డివిజన్‌లో ప్రేమ్‌నగర్, న్యూప్రేమ్ నగర్ తదితర ప్రాంతాల్లో జి.ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు.

నల్లకుంట: కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీజేపీ నేతలు ప్రజలకు వివరిస్తూ.. విజ్ఞానపురి కాలనీ, అంజయ్యనగర్, సరస్వతీ పాఠశాల లేన్‌లో పర్యటించిన బీజేపీ విస్తారక్ కేరళ రాష్ట్రానికి చెందిన మహిళా మోర్చా నాయకురాలు బిందు, స్థానిక కార్పొరేటర్ అమృతతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వనం రమేశ్ నాయకులు పాల్గొన్నారు.